సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
శనివారం, మే 25, 2024



# బస్సు తప్పా.. అన్ని పథకాలు తుస్సే!

2 లో

రాష్ట్ర ప్రభుత్వంపై హరీష్‌రావు విమర్శలు

కాంగ్రెస్ బండి ఇప్పుడు రివర్స్ గేర్‌లో నడుస్తోంది



## సత్తా చాటిన శ్రీనివాస్

4 లో

జాతీయస్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్‌లో ప్రథమ ద్వితీయ బహుమతులు

3 లో



## కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ

కౌంటర్ దాఖలుకు సమయం కోరిన సీబీఐ


- మే 27న కౌంటర్ దాఖలు చేస్తామని హైకోర్టుకు తెలిపిన సీబీఐ
- జూన్ 7న ఛార్జిషీట్ దాఖలు చేస్తామని సీబీఐ వెల్లడి
- ఈడీ కేసులో వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామన్న ఈడీ లాయర్లు
- జాబితాలోని కేసుల విచారణ తర్వాత తీసుకుంటామన్న జడ్జి

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

సామాన్యుడి ఆయుధం తెలంగాణ ప్రభ

# బస్సు తప్పా..
# అన్ని పథకాలు తుస్సే!

- రాష్ట్ర ప్రభుత్వంపై హరీష్‌రావు విమర్శలు
- కాంగ్రెస్ బండి ఇప్పుడు రివర్స్ గేర్‌లో నడుస్తోంది
- హామీలు అమలుచేయకపోతే ప్రజలు తిరగబడతారు
- గ్యారంటీలను విస్మరించిన హస్తం పార్టీకి గుణపాఠం చెప్పాలి



**తెలంగాణ ప్రభ, ఖమ్మం :** నాలుగు నెలలోనే కాంగ్రెస్ మోసం బయట పడింది మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన హరీష్ రావు మాట్లాడుతూ.. బస్సు తప్పా అన్ని పథకాలు తుస్సే అని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని అన్ని అబద్దాలే అన్నారు. కాంగ్రెస్ బండి ఇప్పుడు రివర్స్ గేర్ లో నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కరెంటు 24 గంటలు ఇస్తే.. ఇప్పుడు 14గంటలు మాత్రమే వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలు తిరగబడతారన్నారు. హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు పొడిగించాలని కాంగ్రెస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం రూ.100కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ రూ.100 రూపాయలు కూడా ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం చెప్పనున్నారని తెలిపారు. అబద్ధాలు, మోసాలు, ఉన్న పథకాలు ఊదరగొట్టటం తప్పా.. కాంగ్రెస్ ప్రజలకు చేసింది ఏమిలేదని విమర్శించారు.

తమ్మినేని వీరభద్రం తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలపడం ముదిగొండ అమరవీరుల ఆత్మ క్షోభిస్తుందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ అన్నారు. ప్రశ్నించే గొంతుక అని చెప్పుకునే తీన్మార్ మల్లన్న.. ఏ రోజైన పేద విద్యార్థుల కోసం మాట్లాడలేదన్నారు. 56 కేసులున్న తీన్మార్ మల్లన్న పట్టభద్రులగా ఎన్నుకుంటారా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్, జాబ్ క్యాలెండరు లేదు.. తనను గెలిపిస్తే నిరుద్యోగుల, ఉద్యోగుల పట్ల ప్రశ్నించే గోతుకకై పోరాడుతా అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జీవో నెంబర్ 46 ఎందుకు రద్దు చేయడం లేదని.. తాను ఎమ్మెల్సీ గా గెలిస్తే నా జీతంతో పేద విద్యార్థుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చారు.





## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

### ఏవో శ్రీనివాసరావు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ దుకాణాలను ఏవో శ్రీనివాసరావు తిరుగుతూ దుకాణాలను అకస్మాత్తుగా తనిఖీ చేసి సీడ్ సంచులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన సీడ్ విత్తనాలను సరఫరా చేయాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్టు సమాచారం మా కార్యాలయానికి అందినచో దుకాణాలను సీజ్ చేసి లైసెన్స్ లను రద్దు చేయడం జరుగుతుందని ఆయన దుకాణ యజమానులకు అన్నారు.



## నల్లమల్ల గిరిప్రసాద్ వర్ధంతి

**తెలంగాణ ప్రభ, (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ... అమరజీవి కామ్రేడ్ నల్లమల గిరి ప్రసాద్ ఖమ్మం జిల్లా మధిర మండలం గోపవరం గ్రామంలో జన్మించారన్నారు. ఆయన మద్రాస్ కళాశాలలో చదువుతున్న రోజుల్లో ఆంధ్ర మహాసభ సాగిస్తున్న కార్యకలాపాల పట్ల ఆకర్షితులై 1947లో చదువుకు స్వస్తి చెప్పి ఆంధ్ర మహాసభలోను తర్వాత కమ్యూనిస్టు పార్టీలో చేరి నిజాంరాక్షస రజాకార్ల మూకలు గ్రామాలపై పడి భీభత్సకాండ జరుగుతుండగా ప్రజలు తిరగబడి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చినప్పుడు తుపాకీ చేత పట్టి సాయుధ పోరాటం నడిపాడని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శేషగిరిరావును కాల్చి చంపినప్పుడు గిరిని తన పేరు ముందు ఉంచుకొని నల్లమల ప్రసాద్ నల్లమల గిరి ప్రసాద్ గా మారి గిరిదళాన్ని నడిపాడని సాయుధ పోరాటం అనంతరం 5 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపాడన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ కోటగిరి మండల కార్యదర్శి ఏ.విటల్ గౌడ్, మండల నాయకులు నల్ల గంగాధర్, బర్ల. సునీల్ కుమార్, భూదాల రాములు,రాజు,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నదానం

**తెలంగాణ ప్రభ, (కోరుట్ల) :** లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల.. వరుసగా 100వ రోజు లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జీ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ఉచిత అన్న ప్రసాద కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం లయన్ ఎలిమిల్ల ఉషా కిరణ్ , లయన్ రజిని దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు అన్న ప్రసాద పంపిణీ చేశారు. అలాగే కీర్తిశేషులు వనపర్తి రాజయ్య,కోరుట్ల గారి వర్ధంతి సందర్భంగా వారి కుమారులు వనపర్తి లింగయ్య, ఆంజనేయులు, చంద్ర మోహన్ ఆర్థిక సహకారంతో ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 140 మందికి ఉచితంగా అల్పాహారం అందివ్వడం జరిగింది. కార్యక్రమంలో లయన్ ఎలిమిల్ల ఉషా కిరణ్ – రజిని వారి కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కార్యదర్శి కుందారపు మహేందర్, కోశాధికారి కొండబత్తిని కృష్ణ ప్రసాద్, రీజినల్ చైర్మన్ శివ శ్రీనివాస్, జోన్ చైర్మన్ అల్లాడి శోభ, మరియు సభ్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ

- మే 27న కౌంటర్ దాఖలు చేస్తామని హైకోర్టుకు తెలిపిన సీబీఐ
- జూన్ 7న ఛార్జిషీట్ దాఖలు చేస్తామని సీబీఐ వెల్లడి
- ఈడీ కేసులో వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామన్న ఈడీ లాయర్లు
- జాబితాలోని కేసుల విచారణ తర్వాత తీసుకుంటామన్న జడ్జి

## కౌంటర్ దాఖలుకు సమయం కోరిన సీబీఐ



తెలంగాణ ప్రభ, ఢిల్లీ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించి ఈడీ కౌంటర్ దాఖలు చేయగా... సీబీఐ గడువు కోరింది. కవితకు బెయిల్ ఇవ్వవద్దంటూ ఈడీ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తాము మే 27న సీబీఐ కేసులో కౌంటర్ దాఖలు చేస్తామని, జూన్ 7న ఛార్జిషీట్ దాఖలు చేస్తామని కోర్టుకు సీబీఐ తెలిపింది. మరోవైపు, ఈడీ కేసులో వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈడీ లాయర్లు కోర్టుకు తెలిపారు. అయితే జాబితాలోని కేసుల విచారణ తర్వాత తీసుకుంటామని జడ్జి తెలిపారు.

### వాదనలు సోమవారానికి వాయిదా

ఈడీ కేసులో, కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనలను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. ఆదివారం సాయంత్రం లోపు కౌంటర్‌కు సంబంధించిన వివరాలు కవిత న్యాయవాదికి ఇవ్వాలని హైకోర్టు ఈడీని ఆదేశించింది. అనంతరం వాదనలను సోమవారానికి వాయిదా వేసింది.



## బోనాల పండగ కోసం సన్నాహక సమావేశం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ప్రతి ఏటా ఆనవాయితీగా ఎల్లారెడ్డి పేటలో వస్తున్న బండ్ల బోనాల పండుగ కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా బండ్ల బోనాల పండుగ కోసం ఏర్పాట్ల కోసం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం లో గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులు ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు. బండ్ల బోనాల పండుగ ను ఆదివారం సాయంత్రం ప్రారంభించనున్నట్లు సమావేశములో పాల్గొన్న వారు తెలిపారు.

మొదటగా రావి చెట్టు హన్మాండ్ల గుడి ఎదురు వీది నుండి సార్గమ్మ, పోచమ్మ వీది గుండా ప్రారంభమై చివరకు ఎల్లమ్మ గుడి వద్ద ముగుస్తాయి. ఈ కార్యక్రమం లో బోనాలు ఎత్తుకునీ అమ్మ వార్లకు నైవేద్యములు సమర్పించే వారికి టవల్ లను మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ తన స్వంత డబ్బులతో అమ్మ వార్ల టవల్ లను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఒగ్గు బాలరాజు యాదవ్ తో పాటు పారి పెల్లి రాంరెడ్డి, మేగీ నర్సయ్య, బుచ్చి లింగు సంతోష్ గౌడ్,అల్లం శ్రీకాంత్,శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్ వైస్ చైర్మన్ గంట వెంకటేష్ గౌడ్, సద్ది మద్దుల సంఘం అధ్యక్షుడు మద్దుల పద్మారెడ్డి,ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు కోరుట్ల పేట లక్ష్మారెడ్డి, భారత్ సిమెంట్ డీలర్ నేవూరి సత్యం రెడ్డి, కాసార్ల స్వామి, కొడిమోజు దేవేందర్,చందనం బ్రహ్మ చారి, చెన్ని ఎల్లయ్య, దేవయ్య, దేశపండి ఆంజనేయులు, దేశపండి మల్లేశం, కుమ్మరి లచ్చయ్య, కుమ్మరి చంద్రం చందనం నాగ భూషణం ,చందనం రాములు పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, గడ్డం ఆనందం, గడ్డం వెంకటేష్,చందనం రాము జల్లి చంద్రయ్య,కొన్నే పోచయ్య, మద్దుల రవి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

## అందజేసిన ఆర్ఎంపీ ఆంజనేయులుగౌడ్

తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) : జెడ్పీహెచ్ఎస్ రాచర్ల బొప్పాపూర్ గ్రౌండ్లో జరుగుతున్న వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న 60 మంది క్రీడాకారులకు ఆర్ఎంపీ ఆంజనేయులు గౌడ్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. రాచర్ల బుప్పాపూర్ హైస్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయునిగా ఉద్యోగం చేస్తున్న తన మిత్రుడు బాలయ్య ద్వారా పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం జరుగుతుందని తెలుసుకున్నారు. వెంటనే స్పందించి ఆయన వారికి క్రీడా దుస్తులు అందించారు. ఇలాంటి ప్రోత్సాహం క్రీడాకారులకు ఎప్పుడైనా ఉంటుందని క్రీడాకారులు మంచిగా ప్రాక్టీస్ చేసి క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.



## బాధిత కుటుంబాలకు మాజీ ఎంపీటీసీ పరామర్శ

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డి పేటలో కరెంట్ హై ఓల్టేజ్ కారణంగా గురువారం గ్రామంలో గల ఒకటవ,రెండవ వార్డులో ఒక్కసారిగా హై ఓల్టేజ్ విద్యుత్ సరఫరా కావడంతో సుమారు 70 మంది ఇండ్లలో గల ఫ్యాన్లు,కూలర్లు ఏసి,ల్యాప్ టాప్ లు కాలి బూడిదయ్యాయి.దీంతో బాధితులకు సుమారు 25లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్టు బాదితులు మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ పిర్యాదు చేశారు.ఇదే వార్డులో గత ఏడాది కూడా ఇలాగే హై ఓల్టేజ్ కారణంగా ఇట్లాగే కాలిపోయాయని తిరిగి మళ్ళీ మా ఏరియాలోనే ఇట్లా హై ఓల్టేజ్ విద్యుత్ సరఫరా కావడం లక్షల్లో ఆస్తి నష్టం వాటిల్లడం చాలా దురదృష్టకర సంఘటన అని కరెంట్ బాధితులతో మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ అన్నారు. ఎల్లారెడ్డి పేటతో పాటు మండలంలో ఎక్కడ కూడా ఇలా హై,లో ఓల్టేజ్ కారణంగా ఇలా వస్తువులు కాలిపోతే వారికి నష్ట పరిహారం అందేలా సెస్ పాలక వర్గం సమావేశంలో తీర్మానం చేయాలని జనగామ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ఎల్లారెడ్డి పేట మండల సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి కి ఫోన్ ద్వారా కోరగా సెస్ పాలకవర్గ సమావేశంలో పాలకవర్గం దృష్టికి తీసుకు వెళతానని సెస్ డైరెక్టర్ హామీ ఇచ్చారు.




## సంఘ మహేశ్‌కు సన్మానం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** నేషనల్ క్యాడెట్ కాప్స్ ఎన్సీసీ, ప్రీ-కమీషన్ కోర్స్ కమిషన్ 180 నాగపూర్ కమిటీలో జరిగిన ఎన్సీసీ ట్రైనింగ్ పూర్తి చేసుకొని వచ్చిన మన లిటిల్ జీనియస్ హై స్కూల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ సంగ మహేష్ కు లిటిల్ జీనియస్ హైస్కూల్ ఏఎన్ఓ థర్డ్ ఆఫీసర్‌గా బాధ్యత పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అతడిని పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, ఎన్సీసీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు ఎన్సీసీ శిక్షణతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి , అత్యవసర సమయాల్లో దేశానికి సేవ చేయడం మొదలగు మంచి లక్షణాలు పిల్లలకు అలవడుతాయని లిటిల్ జీనియస్ స్కూల్ విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో హై స్కూల్ ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రాధాకృష్ణ, డైరెక్టర్ కొత్త రాజు, చీఫ్ అడ్వైజర్ కటుకం శంకర్, ప్రైమరీ ప్రిన్సిపాల్ కొత్త వినోద, ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపల్ కటుకం సంధ్యారాణి పాల్గొంటున్నారు.

# సత్తాచాటిన శ్రీనివాస్

### జాతీయస్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్‌లో ప్రథమ ద్వితీయ బహుమతులు

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** జాతీయస్థాయి మాస్టర్స్ గేమ్స్ ఛాంపియన్షిప్ పోటీలు ఈ నెల 22, 23 తేదీలలో సికింద్రాబాద్‌లోని బి.వి గురుమూర్తి స్విమ్మింగ్ పూల్‌లో జరిగాయి. బుధ, గురువారాలలో జరిగిన ఫెడరేషన్ కప్ 50 ఏజ్ గ్రూప్ స్విమ్మింగ్ పోటీలలో సిరిసిల్లకు చెందిన చొప్పదండి శ్రీనివాస్ 50 ఏజ్ కేటగిరి మెన్ విభాగంలో 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ ప్రథమ బహుమతి, 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ ద్వితీయ బహుమతి,50 మీటర్ల బ్యాట్ స్ట్రోక్ పోటీలలో ద్వితీయ బహుమతి సాధించి సత్తా చాటాడు. జాతీయస్థాయి ఫెడరేషన్ మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొనటానికి వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. చొప్పదండి శ్రీనివాస్ ప్రథమ ద్వితీయ బహుమతులను సొంతం చేసుకుని 50 ఏజ్ లో కూడా సత్తా చాటడం బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ , సిరిసిల్ల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడెపు రవీందర్, బిజెపి నాయకులు పత్తిపాక సురేష్, గారిపెల్లి ప్రభాకర్, రెడ్డబోయిన గోపి, భాస్కర్, అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.






# నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా

- రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
- దొంగతనాల నివారణకు నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాట చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.... ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. గుర్తుతెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని ఆయన సూచించారు.

దోపిడీ, దొంగతనాలు ఇతర రకాల నేరాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని అధికారులను ఆయన ఆదేశించారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలని ఆయన తెలిపారు.

దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర నియంత్రణ చర్యలలో కీలక పాత్ర పోషించే సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలకు సీసీ కెమెరాల ఉపయోగాలపై అవగాహన కలిగిస్తూ ప్రజలను, వ్యాపారులను భాగస్వామ్యులను చేయాలని, జిల్లాలో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు ఎన్ని ఉన్నాయి, ఎన్ని కెమెరాలు పని చేయు స్థితిలో ఉన్నాయి. ఇంకా ఎన్ని ప్రదేశాల్లో అవసరం ఉన్నాయో పూర్తి వివరాలు సేకరించాలని ఆయన అన్నారు.

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. వివిధ జిల్లాల నుండి జిల్లాకు వచ్చే గంజాయి మూలలను, కీలక వ్యక్తులను గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని ఆయన సూచించారు. లోక్ అదాలత్ దృష్ట్యా పోలీస్ అధికారులు రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయాలకు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని ఎస్పీ తెలిపారు. మరియు సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు నిబంధనలకు లోబడి వ్యాపారాలు చేసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతులకు అందించాలని సూచించారు. మార్కెట్లో బిటి3 పత్తి విత్తనాలకు ఎలాంటి పర్మిషన్ లేదు అనుమతి లేని విత్తన విక్రయాల దారులవద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. మరియు విత్తన డీలర్ల వద్ద నే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్ అడిగి తీసుకోవాలని ఆయన తెలిపారు. గ్రామాల్లోకి వచ్చి విత్తనాలు.అమే వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలిపారు, ఎవరైనా గ్రామాల్లో కి వచ్చి విత్తనాలు అమ్ముచుంటే ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేదని వాటిని కొనవద్దని సూచించారు. గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయవద్దని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు/వ్యవసాయ అధికారులకు తెలపాలని లేదా డయల్ 100 కాల్ చేసి తెలిపినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఈ యొక్క నకిలీ విత్తనాల నివారణ కోసం స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ యొక్క టీం జిల్లాలో వ్యవసాయ అధికారుల సహాయంతో అన్ని ఎరువుల దుకాణాలలో తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో డీఎస్పీలు రవీంద్ర కుమార్ , రఘు చందర్, ఉమామహేశ్వర రావు,రంగా రెడ్డి, వ్యవసాయ అధికారులు, డీసీఆర్బీ, సీసీఎస్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రఫీక్ ఖాన్, సీఐలు, ఎస్.ఐలు, డీసీఆర్బీ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

